# కేసులను త్వరితగతిన విచారించి తీర్పులు చెప్పాలి

**- హైకోర్టు జడ్జి ,జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సురేష్ రెడ్డి**




**ఏలూరు,మేజర్‌స్యూస్:** రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం న్యాయమూర్తి,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ సురేష్ రెడ్డి శనివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని న్యాయమూర్తుల తో జిల్లా కోర్టు ప్రాంగణము నందు జ్యుడిషయల్ సమావేశం నిర్వహించారు. జస్టిస్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ న్యాయమూర్తులు కేసులను త్వరితగతిన విచారించి తీర్పులు వెలువరించాలని, ఈక్రమంలో తీర్పులలో నాణ్యత లోపించకూడదని అలాగే సుప్రీంకోర్టు వారు సివిల్ కేసులు,

- తరువాయి 2లో..

18వ సంవత్సరం
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
ఆదివారం,2 ఫిబ్రవరి 2025 8 పేజీలు

### సామాన్య ,మధ్యతరగతి ప్రజలకు,రైతులకు

# మేలు చేకూర్చే బడ్జెట్


**- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎంతో మేలు**

**- కేంద్ర ఉక్కు,భారీ పరిశ్రమ శాఖ మంత్రి శ్రీనివాస వర్మ**



**న్యూఢిల్లీ / భీమవరం,మేజర్‌స్యూస్:** దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ అద్భుతంగా ఉందని, ముఖ్యంగా మధ్యతరగతి ప్రజల జీవన విధానాల్ని మెరుగుపరచడమే లక్ష్యంగా వారికి భారీ ఊరట కల్పించేందుకు ఈ బడ్జెట్ ఎంతగానో తోడ్పడుతుందని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ అన్నారు.శనివారం కేంద్ర బడ్జెట్ పై భీమవరం లోని కేంద్ర మంత్రి క్యాంప్ కార్యాలయం ద్వారా ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. గత ప్రభుత్వాలలాగా ఓట్ల కోసం కాకుండా దేశ దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని విక్షిత్ భారత్ - 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలనే లక్ష్యాన్ని చేరుకునేలా ఈ బడ్జెట్ ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవనాడి పోలవరం 41.15 ఎత్తు పెంచడానికి 35436.95 కోట్లు నిర్మాణ వ్యయం సవరణకు ఆమోదం తెలుపుతూ 12,500 కోట్లు బడ్జెట్లో కేటాయింపు అమోదం తెలపటం ద్వారా ఏపీ అభివృద్ధికి కేంద్రం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మరోసారి రుజువైందన్నారు. ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ తన ప్రసంగాన్ని దేశమంటే మట్టి కాదోయ్.. మనుషులోయ్ అంటూ గురజాడ పద్యాన్ని ప్రస్తావిస్తూ ప్రారంభించారని అన్నారు. దేశానికి అన్నం పెట్టే అన్నదాతలకు లాభం చేకూరేలా కిసాన్ క్రెడిట్ కార్డుల యొక్క పరిమితి 3లక్షల నుంచి 5 లక్షలకు పెంచడం ద్వారా సుమారుగా 8 కోట్ల మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుంది అని తెలిపారు.ఉద్యోగస్తులకు భారీ ఊరట

- తరువాయి 2లో..



## ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**- పునర్వ్యవస్థీకరణపై విద్యార్థుల తల్లిదండ్రులకు అర్థమయ్యేలా చేప్పాలి..**

**- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**భీమవరం,మేజర్‌స్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయం వశిష్ట సమావేశ మందిరం నందు శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరికలు,పాఠశాలలు పునర్వ్యవస్థీకరణపై డీఈవో, భీమవరం, వీరవాసరం, గణపవరం మండల విద్యాశాఖ అధికారులు,

- తరువాయి 2లో..

## ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు పరిష్కార వేదిక రద్దు

**ఏలూరు,మేజర్‌స్యూస్:** జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్నందున ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పిజిఆర్ఎస్)ను తాత్కాలికంగా రద్దు చేయడమైనదని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు ఏలూరు

- తరువాయి 2లో..

## వికసిత్ భారత్‌కు అద్దం పట్టిన కేంద్ర బడ్జెట్

**- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**



**ఏలూరు,మేజర్‌స్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రధాని నరేంద్ర మోడీ వికసిత్ భారత్ దార్శినికతకు అద్దం పట్టిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఎంపీ శనివారం ఒక ప్రకటనలో తన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీకి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో ఈసారి 5 వేల 936కోట్ల రూపాయలు కేటాయించారని, అదే సమయంలో పోలవరం ప్రాజెక్టు అథారిటీకి మరో 54 కోట్ల రూపాయలు కేటాయింపులు చేశారని,పోలవరం సవరించిన అంచనాలు రూ.30,436.95 కోట్లకు ఆమోదం తెలియజేయడంతో పాటు పోలవరం బ్యాలన్స్ గ్రాంట్ 12,157.53 కోట్ల రూపాయలుగా కేంద్రం తెలపడం పట్ల ఆయన స్వాగతించారు. మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు శుభ పరిణామమని ఎంపీ తెలిపారు. ప్రజల అభీష్టం మేరకు ఈరోజు కేంద్ర బడ్జెట్ ఉందని ఎంపీ పేర్కొన్నారు. ముఖ్యంగా కేంద్ర బడ్జెట్‌లో మహిళలు, పేదలు, యువత, రైతుల

- తరువాయి 2లో..

## కేంద్రం బడ్జెట్ మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం

**- ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ**



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** సంక్షేమం-సంస్కరణలు సమపాళ్ళుగా, వికసిత్ భారత్ లక్ష్యంగా ఈరోజు ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను మన స్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని అన్నారు. వ్యవసాయ, రైతాంగ, పారిశ్రామిక, సైన్స్.. టెక్నాలజీ, ఔషద, విమానయాన, మౌలిక రంగాల్లో సమూల మార్పులు చేస్తూ పేదరికం తగ్గించే దిశగా, ప్రజల జీవన ప్రమాణాలు పెంచే దిశగా, దేశాన్నిఅభివృద్ధి పథంలో నడిపించేలా బడ్జెట్ రూపొందించినందుకు, ఆదాయ పన్ను మినహాయింపు 12 లక్షలకు పెంచుతూ తీసుకున్న నిర్ణయం బాగుందన్నారు. మధ్యతరగతి ఉద్యోగులకు భారీఊరటగా నిలిచింది.ఒకేసారి5లక్షల పన్ను మినహా యింపు చేస్తూ 7లక్షల నుండి12లక్షలకు పెంచడం సాహసోపేతమైన నిర్ణయం. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి సహకారం అందించేలా కేంద్ర బడ్జెట్. ప్రభుత్వం ఏర్పడిన 7 నెలల కాలంలో రాష్ట్రంలో

- తరువాయి 2లో..

## ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎంసిసి బృందాలు ఏర్పాటు

**- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి**



**ఏలూరు,మేజర్‌స్యూస్:** ఉమ్మడి తూర్పు,పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల నేపద్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు కోసం ప్రత్యేక అధికార బృందాలను నియమిస్తూ జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఉత్తర్వులు జారీచేశారు.మున్సిపల్,మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తనానియమావళి అమలును ఈబృందాలు పర్యవేక్షిస్తాయన్నారు. మున్సిపల్ మండల వారీగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి కోసం22ఎంసిసి బృందాలు, 21స్పెషల్ వీడియోబృందాలు ఏర్పాటుచేశారు. భీమడోలు, దెందులూరు, ఏలూరు రూరల్, నిడమర్రు, పెదపాడు,పెదవేగి, చింతలపూడి, ఉంగుటూరు, లింగపాలెం, వేలేరుపాడు,పోలవరం, జీలుగుమిల్లి, కామవరపు కోట, జంగారెడ్డిగూడెం అర్బన్,రూరల్,

- తరువాయి 2లో..

# 10 పరీక్షల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

## ఉపాధ్యాయులు ప్రత్యేక తరగతులపై దృష్టి పెట్టాలి : జిల్లా కలెక్టర్





**కాళ్ళ,మేజర్‌న్యూస్:** శనివారం కాళ్ళ మండలం కాళ్ళ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదవతరగతి పరీక్షల కొరకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలో పదవతరగతి పరీక్షలకు ఎంతమంది హాజరవుతున్నారు, రోజుకు ఎంతసమయం తీసుకుంటున్నారు,విద్యార్థులంతా హాజరవుతు న్నారా, ఉపాధ్యాయులంతా హాజరవుతున్నారా తదితర విషయాలను జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ మార్చి 17వ తేదీన నుండి జరగనున్న పదవతరగతి పరీక్ష ఫలితాలు నూటికినూరుశాతం ఉత్తీర్ణత సాధించడంతోపాటు మన పశ్చిమగోదావరి జిల్లాను రాష్ట్రంలోని ప్రథమ స్థానం నిలిచేలా సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షలు ఉత్తీర్ణత శాతాన్ని అనుసరించి, ప్రత్యేక తరగతులు ద్వారా విద్యార్థులకు ప్రతిసబ్జెక్టుపై పూర్తి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు దైవం, తల్లి,తండ్రి అన్ని గురువేనని ఉపాధ్యాయ వృత్తికే మంచి సదవకాశం కలిగిందన్నారు.

**-వసతి గృహాల విద్యార్థులు బాగా చదువుకోవాలి -** కాళ్ళ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాన్ని మొత్తం అణువణువునా పరిశీలించి వసతి గృహాధికారికి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో జిల్లా కలెక్టరు మమేకమయ్యారు. ఈరోజు ఉదయం ఏమి టిఫిన్ పెట్టారని అడగగా, ఈరోజు ఇడ్లీ పెట్టారని విద్యార్థులు చెప్పడంతో జిల్లా కలెక్టరు సంతృప్తిని వ్యక్తం చేశారు. వారం రోజుల క్రితం పంపిన దోమతెరలు ఉపయోగించు కుంటున్నారా, ఏలా పనిచేస్తున్నాయని విద్యార్థులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. దోమతెరలు బాగా ఉపయోగపడుతున్నాయని, దోమలు బారిన పడకుండా మంచి మనసుతో మాకు పంపించినందుకు జిల్లా కలెక్టరుకు విద్యార్థులు కృతజ్ఞతలు తెలియ జేయడంతో జిల్లా కలెక్టరు సంతోషాన్ని వ్యక్తం చేశారు. తనిఖీ సందర్భంలో హాస్టల్ వెల్ఫేరు ఆఫీసరు ఏ.శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు, తహాశీల్దారు జి.సుందర్ సింగు, డిఆర్డిఏ పిడి యం.యస్.యస్. వేణుగోపాల్, ఉపాధ్యాయులు, నాన్ టీచింగు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు వున్నారు.

# నేడు ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం



**కైకలూరు,మేజర్‌న్యూస్:** భూగోళంపై జీవరాశి మనుగడకు చిత్తడి నేలలు అత్యంత కీలకం. భూమికి ఊపిరితిత్తులుగా పనిచేస్తూ ప్రకృతి సమతుల్యతకు ఇవి ఎంతగానో దోహదపడతా యి. ప్రపంచ చిత్తడి నేలల పరిరక్షణ దినోత్సవం. అరుదైన మొక్కలకు,పక్షులకు, జంతువులకు చేపల గుడ్లు పెట్టడానికి ఈ చిత్తడి నేలలు చాలా సానుకూలమని సమీప నీటి నాణ్యతను పెంచడంలోనూ కాలుష్య కారా కాలాను గ్రహించటంలోనూ ఈ చిత్తడి నేలలు ప్రాధాన్యతను పోషిస్తాయి. మానవుల తప్పిదాలతో పర్యావరణానికి చాలా హాని జరుగుతుందని,పరంపరలో చిత్తడి నేలలకు కూడా పెద్ద హానిజరుగుతుందని ప్రజలు ఆక్వా సాగు అవసరాలకు ఈ భూములను ఆక్రమించుకొని రసాయన ఎరువులు వాడటం వలన ఈ నేలలో విధ్వంసానికి గురవుతున్నాయి. కొల్లేరు తో పాటు మరికొన్ని ప్రదేశాలను అటవీ శాఖ చిత్తడి నేలలుగా గుర్తించినప్పటికీ వాటి సంరక్షణకు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవడం లేదు. ఆసియాలో అతిపెద్ద మంచినీటి సరస్సు కొల్లేరు సరస్సు గుర్తింపు పొందిన కొల్లేరు పరిధిలో వేల ఎకరాల చిత్తడి నేలలు ఆక్రమణకు, విధ్వంసానికి గురయ్యాయి దీనిని అడ్డుకొని అక్కడ నేలను పునరుద్ధరించటంలో ప్రభుత్వం వ్యవస్థలు ఘోరంగా విఫలమవుతున్నాయి. పూర్తిగా రసాయనాలు విషపూరిత జలాలను చిత్తడి నేలలో కలపకుండా నిఘాలను తీవ్రతరం చేయాలి అని కఠినంగా శిక్షలు భారీ జులుమానాలు విధించటం ద్వారా ఈ నేలను ఆక్రమణలను విధ్వంసాన్ని అడ్డుకోవాలని పర్యాటక ప్రేమికులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్‌కు కూటమి నేతల మద్దతు





**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎనికల్ల కూటమి అభ్యర్థిగా పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖర్ కు పోలవరం నియోజకవర్గ కూటమి నాయకులు మద్దతు తెలిపి,గెలిపించాలని ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు కోరారు. శనివారం కొయ్యలగూడెంలోని ఓ కల్యాణ మండపంలో జరిగిన ఎన్.డి.ఏ.కూటమి పోలవరం నియోజకవర్గ నాయకులు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశం లో కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరాన్ని,పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు,నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ బొరగం శ్రీనివాస్,గన్ని వీరాంజనేయులు పరిచయం చేశారు. ఈసమావేశంలో నియోజకవర్గం లోని 7 మండలాలకు చెందిన కూటమిలోని మూడు పార్టీల నాయకులు పాల్గొన్నారు. మూడు పార్టీల నాయకులు ఆయన గెలుపుకు ఐకమత్యంగా కృషిచేసి రాజశేఖర్‌ను గెలిపించడానికి కంకణం కట్టుకోవాలని ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశమని గన్ని వీరాంజనేయులు కోరారు. ఏడు మండలాల మూడు పార్టీల అధ్యక్షులు,నాయకులు,టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగిరెడ్ల మేఘలాదేవి,రాష్ట్ర మహిళామోర్చ అధ్యక్షురాలు బొల్లిన నిర్మలా కిషోర్ పాల్గొన్నారు.

### ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేవరకు

# పరిష్కారవేదిక రద్దు

మొదటిపేజి తరువాయి

కలెక్టరేట్ కార్యాలయం, జిల్లాలోని అన్ని డివిజన్, మండల కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయా ల్లో జరుగు పిజిఆర్ఎస్ (మీకోసం) కార్యక్రమం తాత్కాలికంగా రద్దుచేయడమైనదన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. ఫిబ్రవరి 27వ తేదీన ఎన్నికల నిర్వహించడం జరుగుతుంది. ఓట్ల లెక్కింపు కార్యక్రమంమార్చి3వతేదీన జరుగుతుంది.ఎన్నికల ప్రక్రియ మార్చి 8వ తేదీన ముగుస్తుంది.

### కేంద్రం బడ్జెట్ మనస్ఫూర్తిగా

# స్వాగతిస్తున్నాం

మొదటిపేజి తరువాయి

రూ. 3లక్షలకోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలకు సహకారం అందించిన కేంద్ర ప్రభుత్వం అని తెలిపారు. ఈరోజు పార్లమెంట్‌లో ప్రకటించిన 2025-2026వార్షికబడ్జెట్‌లో మరిన్ని కేటాయిం పులు చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగ్గ పరిణామమని శాసనమండలి సభ్యులు జయ మంగళ వెంకటరమణ తెలియజేశారు.

### ఎమ్మెల్సీ ఎన్నికలకు ఎంసిసి

# బృందాలు ఏర్పాటు

మొదటిపేజి తరువాయి

బట్టాయిగూడెం,ద్వారకాతిరుమల,కుకునూరు, టి.నర్సా పురం, కొయ్యలగూడెం మండలాలకు ఒకొక్కబృందం, ఏలూరు కార్పొరేషన్ 2ఎంసిసి బృందాలను ఏర్పాటు చేశారు. వీటికి అధనంగా 21 ప్రత్యేక వీడియో బృందాలను ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థుల మార్గదర్శన కోసం ఎన్నికల ప్రవర్తనా నియమావళి జిల్లాలో అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను అనుసరించి ఎంసిసి,ప్రత్యేకవీడియోబృందాలు ఎప్పటికప్పు డు సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారులకు రోజువారీ నివేదిక సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# కేసులను త్వరితగతిన విచారించి తీర్పులు చెప్పాలి

మొదటిపేజి తరువాయి

విచారణలో ఉన్న ఖైదీల కేసులను త్వరితగతిన తీర్పులను వెలువరించడానికి ప్రయత్నించాల్సిందిగా సూచించారని, ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి (ఎఫ్.ఎ.సి) ఎం. సునీల్ కుమార్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోని కోర్టులలో ఉన్న పెండింగ్ కేసులు వివరాలు, భవన సముదాయాల పరిస్థితులపైన వివరించారు. ఈ సమావేశంలో జిల్లాలోని ఇతర జిల్లా న్యాయమూర్తులు,సీనియర్ సివిల్ జడ్జిలు, జూనియర్ సివిల్ జడ్జిలు పాల్గొన్నారు.

# సామాన్య ,మధ్యతరగతి ప్రజలకు, రైతులకు మేలు చేకూర్చే బడ్జెట్

మొదటిపేజి తరువాయి

కల్పిస్తూ,ఇక మీదట రూ.12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వటంచాలాసంచలన నిర్ణయం అన్నారు .పేదలకు మంచి నీరు అందించడమే లక్ష్యంగా 2028 వరకు జల్ జీవన్ మిషన్ పొడిగించడం,భీమారంగంమరింత బలపడేలా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74శాతం నుంచి 100 శాతానికి పెంచడం చాలా మంచి నిర్ణయాలని కేంద్ర మంత్రి వర్మ తెలిపారు. స్టార్ట్ అప్ లో ప్రోత్సాహకాలు కోసం పదివేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు, ప్రతి జిల్లాలో క్యాన్సర్ ఆస్పత్రులు రాబోయే 5 సంవత్సరాలలో 75 వేల మెడికల్ సీట్లు వరకు పెంచడం దేశంలో 200 కాన్సర్ సెంటర్లను ఏర్పాటు, ఐటీ, టెలికం, విద్యుత్ రంగాలకు భారీకేటాయింపులుఈబడ్జెట్లో జరిగాయ న్నారు. ఈ బడ్జెట్లో విశాఖ స్టీల్ ప్లాంట్ కు మూడు వేల కోట్లు కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భారీ పరిశ్రమల శాఖకు గతంలో నేను కోరిన విధంగా 7,178 కోట్లు బడ్జెట్లో కేటాయింపులు చేయటంజరిగిందని కేంద్రమంత్రి వర్మ తెలిపారు.

# ప్రైవేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు

మొదటిపేజి తరువాయి

ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా తక్కువ విద్యార్థులు ఉన్నపాఠశాలలను పునర్వ్యవస్థీకరణ చేయుటకు అనువుగా ఉన్న పాఠశాలలను గుర్తించేందుకు పిటి ద్వారా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కన్నా ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలుకల్పించడం జరుగుతుందనిఅన్నారు. పునర్వ్యవ స్థీకరణ పై విద్యార్థుల తల్లిదండ్రులకు, వెనుకబడిన సామాజిక కులాల వారికి అర్థమయ్యే రీతిలో అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. ఎక్కువమంది పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేలా అధికారులు ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించింది మెరుగైన సమాజం నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు.ఈ విషయంలో నా పూర్తి సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, భీమవరం, వీరవాసరం,గణపవరం మండలాల ఎంఈఓలు ఎన్.శ్రీనివాసరావు, వి.వెంకటేశ్వరరావు, ఎన్. రాజేష్,ఎం. ఎన్.శ్రీమన్నారాయణ,జి.బ్రహ్మయ్య,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్‌కు అద్దం పట్టిన కేంద్ర బడ్జెట్

మొదటిపేజి తరువాయి

సంక్షేమానికిపెద్దపీట వేశారనిఎంపీ పేర్కొన్నారు. ప్రాధాన్యత నిచ్చారన్న సీఎం,రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందన్నారు. జాతీయ శ్రేయస్సు వైపుకీలకఅడుగులు సూచిస్తాం దని తెలిపారు. బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుతో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కి మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# రహదారి భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాలి





## - విద్యార్థులకు రవాణాధికారి ఎస్.జగదీష్ బాబు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** విద్యార్థి దశ నుంచే రహదారి భద్రత నియమాలపై అవగాహన పెంచుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క విద్యార్థిపై ఉందని అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఎస్.జగదీష్ బాబు అన్నారు. జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం శనివారపుపేటలోని శ్రీ చైతన్య పాఠశాల నందు విద్యార్థులకు, సిబ్బందికి రహదారి భద్రతపై రవాణా శాఖ తనిఖీ అధికారులు అవగాహన కల్పించారు. రోడ్డును దాటేటప్పుడు తప్పకుండా జీబ్రా లైన్లపై మాత్రమే దాటాలని, ముందుగా కుడివైపుకు చూస్తూ తర్వాత ఎడమవైపు చూస్తూ రోడ్డును దాటాలని తెలిపారు. రహదారిపై ట్రాఫిక్ సిగ్నల్స్‌ను అనుసరిస్తూ రహదారి నియమాలను తెలుసుకుని పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చన్నారు. గాయపడిన వ్యక్తికి ఏవిధముగా ప్రథమ చికిత్సఅందించాలోవిద్యార్థులకు తెలియ చేశారు. గుడ్ సమారిటన్ లా గురించి వివరిస్తూ. గతములో ప్రమాదానికి గురైన వారినిఆసుపత్రికి తరలించిన వ్యక్తిని పోలీస్ స్టేషన్ ,కోర్టులకు తిప్పేవారని, అందువలన క్షతగాత్రులకు త్వరితగతిన సహాయము అందక ప్రాణాలు కోల్పోయేవారని,ఈ రోజుల్లో అటువంటి పరిస్థితులు మారాయన్నారు. రహదారి ప్రమాదనికి గురైనవారిని రక్షించేందుకు మొదటి 60 నిమిషాల సమయం ఎంతో విలువైనదని, క్షతగాత్రులకు ప్రమాదం జరిగిన మొదటి గంట సమయంలో చికిత్స అందిస్తే ప్రాణాలు కాపాడవచ్చన్నారు. క్షతగాత్రులను త్వరితగతిన ఆసుపత్రికి తరలించిన వారికి ప్రభుత్వాలు ప్రోత్సహకాలు అందిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమములో వాహన తనిఖీ అధికారులు అజ్మీరా బద్దు, ఎం.డి. జమీర్, ఎస్. నెహ్రూ, వై.ఎస్.వి.కళ్యాణి, డి.ప్రజ్ఞ పాల్గొన్నారు.

# అరసవెల్లి సూర్య దేవాలయానికి బయలుదేరిన ప్రకార రథము



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము,దేవదాయ ధర్మదాయశాఖవారిసంయుక్త అధ్యర్యంలో విస్తృతంగా సనాతన హిందూ ధర్మప్రచారంలో భాగంగా శ్రీ స్వామి వారి ప్రచార రథం శనివారం సాయంత్రం 4 గంటలకు తూర్పు గోపురం వద్ద నుండి రథసప్తమిని పురస్కరించుకుని శ్రీకాకుళంజిల్లా అరసవిల్లిసూర్యదేవాలయంనకు బయలుదేరింది. ముందుగా అర్చకులు పూజలునిర్వహించి హారతులు ఇచ్చారు.అనంతరం దేవాలయ ఏఈఓ నటరాజ్,సూపర్డెంట్ హైగ్రీవా చార్యులు, టెంకాయలను కొట్టి ధర్మ ప్రచార ప్రధాని ప్రారంభించారు.ప్రతిచోట భక్తులకు కంకణాలు,స్వామి వారి ఫొటోలు,కరపత్రములు పంచి శ్రీస్వామివారి దర్శనము కల్పించుట జరుగుతున్నది. గ్రామాలలోనికి ప్రచార రథం బయలుదేరి వెళ్లి అచ్చట హిందూ ధర్మ ప్రచారం గావించబడును.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా నాయకర్ ట్రస్ట్



**మొగల్తూరు, మేజర్‌న్యూస్:** అగ్నిప్రమాద బాధితులకు నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ అండగా నిలిచింది. మొగల్తూరు మండలం, కె. పి. పాలెం నార్త్ పంచాయితీ, నంబుల వారి మెరక లో,శుక్రవారం రాత్రి నంబుల బాబీ నాయుడు, నంబుల నాగరాజులకు చెందిన రెండు తాటాకు ఇళ్ళు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల అగ్నికి దగ్ధ మయ్యాయి .శనివారం ఉదయం విషయం తెలుసుకున్న వెంటనే, నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ సతీమణి బొమ్మిడి సునీత నాయకర్ స్పందించి, బాధితులకు అండగా నిలిచారు.నాయకర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆమె గ్రామస్థుల సమక్షంలో,దుప్పట్లు, బియ్యం, కూర గాయలు, నిత్యావాసరాలతో పాటు ఆర్థికంగా కూడా కొంత నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో నిప్పులేటి తారక రామారావు, అందే దొరబాబు, బొడ్డు త్రిమూర్తులు, కందులపాటి రామకృష్ణ, కడలి మెహనరావు, అందే రంగబాబు, పోతాబత్తుల పెద్దిరాజు, నిమ్మని మోసే, బొక్క పెద్దిరాజు, తంగేళ్ల పెద్దిరాజు, తోట అరుణ,బందెల భారతి, పోలిశెట్టి నళిని, బొమ్మిడి సూర్య కుమారి, అంబటి అరుణ, కొప్పాడ మీనాక్షి, ట్రస్ట్ కార్యదర్శి పెమ్మాడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.


# అన్ని షాపుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి ..

## : రూరల్ సీఐ రామకృష్ణ



**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్:** నేర నిరోధంలో సి,సి.టి.వి ఉపయోగాల గురించి వివరించి, అన్ని షాపుల్లోనూ సీసీ కెమెరాలు తప్పకుండ ఏర్పాటు చేయాలని నూజివీడు రూరల్ సీఐ కె.రామకృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రమైన ఆగిరిపల్లిలో స్థానిక వ్యాపారస్తుల చాంబర్ సభ్యులతో సీఐ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సీసీ కెమెరాలుఏర్పాటుకు అన్నిషాప్ యజమానూలు సహాయ,సహకారాలు అందించాలని, ఆగిరిపల్లి షాపులు వారు తమ దగ్గరకు వచ్చే వాహనాలను రోడ్డుపై నిలిపి ఉంచడం వల్ల టౌన్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతుందని, రోడ్లు ఇరుకుగా ఉన్నందున వచ్చే బైక్లు,ఆటోలు రోడ్డు మీద నిలప కుండా రిపేరు చేయాలని,అదే విధంగా ట్రాఫిక్ కి ఎలాంటి అంతరాయం కలిగించకుండా చూడాలని తెలిపారు. ఈ మధ్య కాలంలో సైబర్ నేరాలు ఎక్కువగా జరగటం వల్లన,సైబర్ నేరాలు గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలిని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శుభ శేఖర్,ఎం గోపాల్, సిహెచ్ వెంకట రత్నం, ప్రణీత్, నారసింహం తదితరులు పాల్గొన్నారు.

# 4న ఆర్‌అండ్ఆర్ ఫిర్యాదుల స్వీకరణ



**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** ఈనెల 4న తహసీల్దార్ కార్యాలయంలో పోలవరం ప్రాజెక్టుకు సంభందించి ఆర్ అండ్ఆర్ ఫిర్యాదులు స్వీకరించన్నునట్లు తహసీల్దార్ వివి సత్యనారాయణ శనివారం తెలిపారు.పోలవరం నిర్వాసితులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పిర్యాదులు స్వీకరించి పరిష్క రిస్తామని తెలిపారు.ఆర్అండ్ఆర్ అధికారుల సమక్షంలో ఫిర్యాదులు నమోదు చేయడం జరుగు తుందన్నారు.

# పింఛన్లను సద్వినియోగం చేసుకోవాలి

## - నిరుపేదలు, దివ్యాంగులు,అనారోగ్య పీడుతులకు జిల్లా కలెక్టర్ సూచన





**కాళ్ళ,మేజర్ న్యూస్:** శనివారం కాళ్ళ మండలం కోపల్లె యస్‌సి కాలనీ, కాళ్ళ బిసి కాలనీలో వివిధ రకాల సామాజిక పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పాల్గొని, స్వయంగా పింఛన్లను అందజేశారు. పింఛన్లు పంపిణీ చేస్తూనే వారి యోగక్షేమాలు,పిల్లలు ఏమిచదువు కుంటున్నారు,ఏ పాఠశాలలో చదువు తున్నారని అడిగి తెలుసుకున్నారు. పెన్షన్లు ప్రతినెల ఇంటి వద్దనే ఇస్తున్నారా, ఏమైనా ఇబ్బందులు పడుతున్నారా అని జిల్లా కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న చిన్నారిని జిల్లా కలెక్టరు ఎత్తుకుని ముద్దాడి, అంగన్వాడి స్కూలుకు పంపిస్తున్నారా అడిగి తెలుసుకుని, ప్రతిరోజు పంపించాలని బాల్య దశ నుండే విద్యాబుద్ధులు నేర్పించినట్లయితే భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత క్రింద వివిధ రకాల పెన్షన్లు ఒకటవ తేదీనే నూరు శాతం లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. వ్యాధి పీడుతులు, దివ్యాంగుల పట్ల సమాజంలో ప్రతి ఒక్కరూ ప్రేమతో మెలగాలని ఈసందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి యం.యస్.యస్.వేణుగోపాల్,తహశీల్దారు జి.సుందర్ సింగు, ఏపివో టి.మురళీకృష్ణ,రెవిన్యూ, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ తప్పులు కప్పిపుచ్చుకోవడానికే ధర్నా అవతారం

## - టీపీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగిరెడ్ల మేఘలాదేవి



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** మీ నిర్వాకాన్ని మీరే నిరసిస్తూ, నిస్సిగ్గుగా ధర్నాలకు దిగడం మీకే చెల్లిందని మాజీ సీఎం జగన్మోహనరెడ్డిపై రాష్ట్ర తెలుగుదేశంపార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గంగిరెడ్ల మేఘలాదేవి ఎద్దేవాచేశారు. విద్యార్థుల భోదనా రుసముల బకాయిలపై ధర్నాలు చేస్తానని ప్రకటించడం ఆయన సిగ్గులేని తనానికి నిదర్శనమని విమర్శించారు. కొయ్యలగూడెంలో శనివారం ఆమె మీడియాకు విడుదల చేసిన ఓ ప్రకటనలో జగన్ పై తీవ్రంగా విమర్శించారు. తన పాలనలో విద్యార్థులకు ఫీజుల బకాయిలు చెల్లించకుండా రూ.3వేల కోట్లుకు ఎగనామం పెట్టారని, రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బు చెల్లించకుండా రైతులను ముంచేసారని,ఆరోగ్యశ్రీ పథకంలో వైద్యసేవలు అందించిన ఆసుపత్రులకు బిల్లులు చెల్లించకుండా వేల కోట్ల రూపాయలు బకాయిలు పెట్టారని ఆమె విమర్శించారు. ఇన్ని తప్పులు తమ దగ్గర ఉంచుకుని, ఇవన్నీ తెలుగుదేశం ప్రభుత్వం హాయంలో జరిగినట్లుగానే ప్రజలకు చెప్పడానికి ధర్నా ఎత్తుగడలు వెతుక్కుంటున్నారని ఆమె ఆగ్రహించారు. గురువింద గింజ తన కింద ఉన్న నలుపును ఎవరూ గుర్తించరని అనుకుంటుందని, అలాగే జగన్ కూడా తన అరాచక, అసమర్ధ, ప్రజాకంతక పాలనను ప్రజలు గుర్తించలేదనే భ్రమలో ఉండి, మళ్లీ ప్రజల్లోకి రావటానికి ధర్నాల అవతారం ఎత్తుతున్నారని ఆమె ఆరోపించారు. వైసీపీపార్టీ నాయకుడు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్పడిన ఆటవీ భూముల ఆక్రమణలు,పేదల భూముల దోపిడి జగన్ కు తెలియదా అని ప్రశ్నించారు. పెద్దిరెడ్డి అరాచకాలపై ప్రజలు చర్చించుకోకుండా తప్పుదోవ పట్టించడానికే జగన్ ఫీజు బకాయిలంటూ ధర్నా చేయడానికి అవతారం ఎత్తుతున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.

## మృతి చెందిన తాబేళ్ళు తీర ప్రాంతానికి

# కొట్టుకు రావడంపై వెంటనే విచారణ

- చనిపోయిన తాబేళ్లకు పోస్టుమార్టం చేసి కారణాలను విశ్లేషించాలి
- మత్స్య, అటవీ, పశుసంవర్ధక శాఖల అధికారులతో విచారణ కమిటీ ఏర్పాటు
- సముద్ర తీర ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్ధాలను పార వేయవద్దు : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్:** పర్యావరణానికి హితము చేకూర్చే సముద్ర జీవులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అటవీ, మత్స్యశాఖల అధికారులతో సమావేశమై చనిపోయిన తాబేళ్ళు చినమైనివారిలంక, పెద్దమైనివారిలంక తీర ప్రాంతానికి కొట్టుకు రావడానికి గల కారణాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి హితము చేకూర్చే సముద్ర జీవులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో 19 కిలోమీటర్ల మేర సముద్ర తీర ప్రాంతం ఉందన్నారు. బియ్యపు తిప్ప నుండి మోలపర్రు మధ్య సముద్ర తీరప్రాంతంలోముఖ్యంగా చినమైనివానిలంక, పెద్దమైనివానిలంక తీర ప్రాంతానికి పదుల సంఖ్యలో చనిపోయిన తాబేళ్ళు కొట్టుకురావడం ఆందోళన కలిగించే అంశం అన్నారు. ఈ విషయమై అటవీ, మత్స్య, పశుసంవర్ధక శాఖల అధికారులతో విచారణ బృందాన్ని నియమించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో బృందం పర్యటించి తాబేళ్ళు చనిపోవడానికి కారణాలను విశ్లేషించడంతో పాటు, ఇప్పటికే చనిపోయిన తాబేళ్లకు పోస్టుమార్టం నిర్వహించినివేదికను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. సముద్ర ప్రాంతంలో గట్టు వలలను తాబేళ్ళు గుడ్లు పెట్టే మాసాలు అయిన అక్టోబర్ నుండి ఫిబ్రవరి వరకు నిషేధించాలని,ఈ విషయమై స్థానిక మత్స్యకారులకు వివరించాలన్నారు. ఇప్పటికే పెద్దమైనివారిలంక సముద్ర తీర ప్రాంతం కోతకు గురికావడం తెలిసిందేనన్నారు. ప్లాస్టిక్ కారణంగా సముద్ర జీవులకు పెద్ద ఎత్తున ముప్పు వాటిల్లుతుందని, చాలా జీవులు చనిపోతున్నాయని ఇప్పటికే పలు పరిశోధనలు తేల్చి చెప్పాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ సమావేశంలో జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్.వి.ఎస్ ప్రసాద్, జిల్లా అటవీ శాఖ అధికారి డి.ఆశ కిరణ్, మత్స్య శాఖ సహాయ సంచాలకులు సిహెచ్ వెంకటేశ్వరరావు, ఎఫ్‌డిఓలు కె.వివేక్, కె.భారతి, ఎన్.శివ రామకృష్ణ, పి.లావణ్య పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపునకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఉమ్మడి తూర్పు,పశ్చిమగోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపునకు కౌంటింగ్ కేంద్రంలో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక సి.ఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన స్ట్రాంగ్ రూమ్‌లు,కౌంటింగ్ సెంటర్‌ను శనివారం అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో ఉమ్మడ ి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి 3 లక్షల 15 వేల 261 మంది ఓటర్లు ఉన్నారని,ఇందుకోసం జిల్లాలో 440 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఓట్ల లెక్కింపు కార్యక్రమం మార్చి 3వ తేదీన సి.ఆర్. రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి ఏలూరు, పశ్చిమ గోదావరి,తూర్పు గోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లా,కోనసీమ,కాకినాడ జిల్లాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు ఏలూరు జిల్లాకు చేరుకుంటాయని, వాటిని స్ట్రాంగ్ రూమ్‌లో భద్రపరిచేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, పెదపాడు తహసీల్దార్ కృష్ణ జ్యోతి, సర్వేయర్ రమణారావు, ప్రభృతులు పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన ప్రభుత్వ విప్ నాయకర్





**మొగల్తూరు /నర్సాపురం రూరల్,మేజర్ న్యూస్ :** మొగల్తూరు మండలం కె.పి పాలెం నార్త్ గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా 2 తాటకిళ్ళు పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ఇళ్లను పరిశీలించారు. బాధితులు నంబుల నాగరాజు, నంబుల బాబీ ఇళ్లను పరిశీలించి వారికి ధైర్యం చెప్పి ప్రభుత్వం తరఫున ఆర్థికంగా సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు. నర్సాపురం మండలం లక్ష్మణేశ్వరం గ్రామం, ముస్కెపాలెంకు చెందిన కొపనాతి లక్ష్మణ్ (57) మత్స్యకారుడు ప్రమాదవశాత్తు మృతి మృతి చెందారు.శనివారం ఘటనా స్థలానికి ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ వెళ్లి కొపనాతి లక్ష్మణ్ మృతదేహాన్ని సందర్శించి,స్థానికులను ప్రమాద ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా మృతుడు లక్ష్మణ్ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు మైలవసంతరావు,గ్రామసర్పంచ్ తిరుమాని వెంకటరాజు, అంద్రాజు చల్లారావు,ఒడుగు ఏసుబాబు,నిప్పులేటి తారక రామారావు, మైల నర్సింహారాజు, తిరుమాని పూర్ణ, రత్నం,సుధాకర్, మత్స్యశాఖ అధికారిణి భారతి, వి ఆర్ ఓ. వెంకటేశ్వరారావు తదితరులు పాల్గొన్నారు

## ఏపిఆర్ఓగా సత్యనారాయణ రాజు బాధ్యతలు స్వీకారం



**భీమవరం,మేజర్‌న్యూస్:** సహాయ పౌర సంబంధాల అధికారిగా కె.టి.ఎం.కె.ఎన్.సత్యనారాయణ రాజు బాధ్యతలు స్వీకరించారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం డిపిఆర్ఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న సత్య నారాయణ రాజుకు ఏపీఆర్ఓగా (సహాయ పౌర సంబంధాలఅధికారి)పదోన్నతి కల్పిస్తూ సమాచార పౌరసంబంధాలశాఖ విజయవాడప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు భీమవరం సమాచార శాఖ కార్యాలయంలోశనివారంఉదయం సత్యనారాయణ రాజు ఏపీఆర్ఓగా బాధ్యతలను స్వీకరించారు.

ఈసందర్భంగా డిపిఆర్ఓ టి.నాగేశ్వరరావు, పబ్లిసిటీ అసిస్టెంట్ సిహెచ్‌శ్రీనివాస్‌నెహ్రూ,టైపిస్ట్ కె.జ్యోతి, జూనియర్ అసిస్టెంట్ పి.రవితేజ,రికార్డ్ అసిస్టెంట్ డి.సోమరాజు, ఫోటోగ్రాఫర్ పివై రత్నాకర్, సిబ్బంది పి.వీరభద్రం,జె.రాజేష్‌బాబు,రెడ్డి వైశాలి, అభినందనలు తెలిపారు.

## రెవిన్యూ, రీ సర్వే గ్రామ సభల అర్జీలను పరిష్కరించాలి ..

**– అధికారులకు జేసి టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశం**



**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో వివిధ రెవెన్యూ అంశాలపై శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సమీక్షించారు. గ్రామ రెవిన్యూ సదస్సులు, రీసర్వే,22–ఏ ఇళ్ల స్థలాలు క్రమబద్ధీకరణ అంశాలపై డిఆర్ఓ, కలెక్టరేట్ ల్యాండ్ సూపరింటెండెంట్,జిల్లా సర్వే అధికారి, పాలకొల్లు, వీరవాసరం,గణపవరం, ఇరగవరం, అత్తిలి, తహసిల్దారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు నమోదు,రీ సర్వే 22–ఏ ఇళ్ల స్థలాలు క్రమబద్దీకరణ అంశాలపై సమీక్షించి ఈఅంశాలకు సంబంధించి త్వరితగతిన పురోగతి సాధించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా సర్వే ఇన్చార్జ్ అధికారి శ్రీనివాస్,కలెక్టరేట్ ల్యాండ్ సూపడెంటెండ్ సి హెచ్ రవికుమార్, తాహసిల్దార్లు, వై.దుర్గ కిషోర్, ఏవి రామాంజనేయులు, వై కె వి అప్పారావు, డివివి సుబ్రహ్మణ్యేశ్వర, ఎం సుందర్ రాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు శంకర్ నాయక్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ శనివారం ఏలూరు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్విని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. అనంతరం పెదపాడు గ్రామంలో నివసిస్తున్న ఎస్టీ కులానికి చెందిన వారు తమ ఇళ్లు నిర్మాణానికి సంబంధించిన సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారని, సమస్యను పరిశీలించి పరిష్కరించాల్సిందిగా కోరుతూ వడిత్యా శంకర్ నాయక్ వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి అందజేశారు. పరిశీలించి నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. కార్యక్రమంలో ఐటిడిఏ ఎపివో పి.ఎస్. శ్రీనివాస నాయుడు, ఏలూరు అర్బన్ తహశీల్దారు జి.వి. శేషగిరి ఉన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో రైతులకు మొండి చెయ్యి

**- ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ విమర్శ**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో రైతులకు మొండి చేయి చూపారని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ విమర్శించారు. కేంద్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ రైతులు ఆశించిన విధంగా కేంద్ర బడ్జెట్ లేదన్నారు.మద్దతు ధరలు గ్యారెంటీ చట్టంపై ఎటువంటి హామీ ఇవ్వకపోవడం రైతులను మోసగించడమేనని అన్నారు.ఎరువులు సబ్సిడీ మరింతగా పెంచాల్సి ఉందన్నారు. ఉత్పత్తి ఖర్చులు పెరిగి అన్నదాతలు నష్టపోతున్నారని చెప్పారు. వ్యవసాయ ఇన్‌పుట్స్ ధరల తగ్గింపుపై ఎటువంటి ప్రతిపాదనలు లేవన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి నామమాత్రపు కేటాయింపుల వలన ప్రయోజనం లేదన్నారు. కార్పొరేట్ కంపెనీల రుణాలు మాఫీ చేసిన మోడీ ప్రభుత్వం వ్యవసాయ నష్టాల్లో ఉన్న రైతు రుణమాఫీకి ఎటువంటి హామీ ఇవ్వకపోవడం దారుణమన్నారు. వ్యవసాయ రంగానికి కేవలం లక్ష 71 వేల కోట్లు మాత్రమే కేటాయింపులు చేయడం వలన వ్యవసాయ రంగానికి పెద్దగా మేలు జరగదన్నారు. కేంద్రబడ్జెట్‌లో 10శాతం నిధులు వ్యవసాయ రంగానికి కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు.

# అంకెల గారడి బడ్జెట్ : సిపిఐ నేత బండి



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం 2025-2026 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టడం జరిగింది. విభజన ఆంధ్రప్రదేశ్‌కు బడ్జెట్లో సరైన కేటాయింపులు లేవని సిపిఐ రాష్ట్ర సమితిసభ్యులు బండి వెంకటేశ్వరరావు ఆరోపించారు. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా 2014లో రాష్ట్ర విభజన సందర్భంగా ఆనాడు మన్మోహన్‌సింగ్ ప్రభుత్వం ప్రకటించిందని, గత పది సంవత్సరాలుగా పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యల పరిష్కారంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని, ఈ బడ్జెట్‌లో కూడా నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీకి సంబంధించి సుమారు 32వేల కోట్ల రూపాయల అవసరమైనప్పటికీ బడ్జెట్లో ఎటువంటి కేటాయింపులు చేయకపోవడం చాలా అన్యాయమని ఆయన పేర్కొన్నారు. వెనకబడ్డ ఉత్తరాంధ్ర మూడు జిల్లాలు,రాయలసీమ నాలుగు జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీకి బడ్జెట్లో విధులు కేటాయించక పోవడంతో పాటు విశాఖ రైల్వే జోన్ కానీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ కానీ,ఇతర విభజన హామీలు పరిష్కారానికి ఏమీ కూడా బడ్జెట్ కేటాయింపుల్లో చోటు చేసుకోలేదని వెంకటేశ్వర రావు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి విభజన ఆంధ్ర ప్రదేశ్‌కు కేంద్ర బడ్జెట్లో రాష్ట్రఅభివృద్ధికి దోహదపడే విధంగా కేటాయింపులు జరిపేలాప్రయత్నించాలనిఆయన కోరారు. బడ్జెట్ అంతా అంకెల గారడి తప్ప,పేద ప్రజలకు,సామాన్య ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ కాదని వెంకటేశ్వరరావు విమర్శించారు.

# నేటి నుండి 'ప్లాస్టిక్ వద్దు బ్రో 'క్యాంపెయిన్‌కి శ్రీకారం






**- భీమవరం పట్టణంలో అమలకు కట్టుదిట్టమైన చర్యలు**

**- ప్లాస్టిక్ నిషేధంపై అంబేద్కర్ చౌక్‌లో మానవహారం**

**భీమవరం,మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 1 నుండి భీమవరం పట్టణం నందు సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్‌ను నిషేధించి, అమలకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భీమవరం పట్టణం అంబేద్కర్ చౌక్ నందు ప్లాస్టిక్ నిషేధంపై ఏర్పాటుచేసిన అవగాహన మానవహారంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. తొలుత భారతీయ విద్యా భవన్, డి.ఎన్.ఆర్ కళాశాల ఎన్సిసి క్యాడెట్లు, ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థినిలు, వార్డు సచివాలయాలు, మెప్మా, మున్సిపల్ కార్యాలయాల సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున మానవ మానవహారంగా ఏర్పడి ప్లాస్టిక్ నిషేధంపై సందేశాన్ని అందజేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి అందరి చేత ప్లాస్టిక్ నిషేధంపై సందేశాన్ని ప్రతిజ్ఞ చేయించారు.ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నేటి నుండి 'ప్లాస్టిక్ వద్దు బ్రో' క్యాంపెయిన్ కు శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు. ఫిబ్రవరి 1 నుండి భీమవరం పట్టణంలో సింగిల్ యూజ్డ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని, ఇప్పటికే పలుమార్లు ప్రకటనల ద్వారా తెలియజేయడం జరిగిందన్నారు. వ్యాపారస్తులు స్వచ్ఛందంగా ప్లాస్టిక్ నిషేధం అమలకు సహకరించాలని, ఉల్లంఘనకు పాల్పడే వారికి జరిమానాతో పాటు, నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అమలకు శ్రీకారం చుట్టి వాటర్ బాటిల్స్, ప్లేట్స్, టీ కప్స్ స్టీల్ వస్తువులను వినియోగించడం జరుగుతుందన్నారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, వేడుకల్లో, హెూటల్స్‌లో స్టీల్ ఐటమ్స్ మాత్రమే వినియోగించాలని సూచించారు. ప్లాస్టిక్ వాడి రోడ్లు,కాలువలలో వేయడంవలన జంతువులకు,ప్రజలకు, వాతావరణానికి తీవ్ర హాని చేస్తున్నాయని,క్యాన్సర్‌కు కారణం అవుతున్నాయని అన్నారు. ప్లాస్టిక్ గ్లాసులు, ప్లేట్లు, వాటర్ బాటిల్స్ బదులుగా ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని గట్టిగా నొక్కి చెప్పారు. అనంతరం అంబేద్కర్ సర్కిల్ చుట్టుపక్కల ఉన్న షాపులలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పిస్తూ చైతన్యవంతులను చేశారు. మానవహారంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్ర రెడ్డి, మున్సిపల్ ఇంజనీర్ టి.త్రినాధరావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు, రెడ్ క్రాస్ ప్రతినిధులు,వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు,మునిసిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్లు పంపిణీ చేసిన కమిషనర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:** శనివారం తెల్లవారుజామున నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నరసాపురం పట్టణం లో చురుగ్గా సాగింది. మున్సిపల్ కమీషనర్ యం అంజయ్య స్వయంగా లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. శ్రీహరి పేట,పొన్నపల్లి, కొండలమ్మ గుడి,ఎన్టీఆర్ కాలనీ, వివర్స్ కాలనీ తదితర వార్డుల లో ఇంటికి వెళ్లి పెన్షన్ అంద చేశారు.వారి కుటుంబ సభ్యులను సకాలంలో పెన్షన్ అందిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. మంచి నీటి సమస్య డ్రైనేజీ సమస్య వీధి లైటింగ్ సమస్య మున్సిపాలిటీ నుండి ఏ విధమైన సమస్య ఉన్నా తెలియజేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పెన్షన్ గుమస్తా ఆకుల సాయి, సత్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 3 నుండి వైఎన్ కళాశాలలో జాతీయ సమైక్యత శిబిరం




**నర్సాపురం,మేజర్‌న్యూస్ :** స్థానిక శ్రీ వై ఎన్ కళాశాలలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్, ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల మూడో తారీకు నుండి తొమ్మిదో తారీఖు వరకు జాతీయ సమైక్యత శిబిరాన్ని నిర్వహిస్తున్నామనికళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చినిమిల్లి సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం కళాశాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ శిబిరంలో మన దేశంలోని 12 రాష్ట్రాల నుండి 200 మంది విద్యార్థిని,విద్యార్థులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లుగా ఇక్కడికి విచ్చేసి పాల్గొంటారని, వారికి కావలసిన ఏర్పాట్లను కళాశాల చూస్తుందని,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు చింతసోమేశ్వరి,సాదే యాకోబు ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు.వాటికి కావాల్సిన ఏర్పాట్లను వీరిద్దరి సమక్షంలో జరుగుతుందని,ఈ నెల మూడో తేదీ సోమవారం నాడు శిబిర ప్రారంభోత్సవం జరుగుతుందని దానికి ముఖ్యఅతిథిగా నన్నయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ హాజరు కావచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు, వై ఎన్ డైమండ్ జూబ్లీ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ అందే రామ సతీష్,కోశాధికారి పోలిశెట్టి రఘురామారావు, గవర్నమెంట్ బాడీ సభ్యులైన గుడివాడ సాయి రాధాకృష్ణ, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనకారావు, డీన్ డాక్టర్ గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకటరత్నం, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు చింతసోమేశ్వరిసాదేయాకోబు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల ఆకస్మిక తనిఖి



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** జంగారెడ్డి గూడెం ప్రాజెక్ట్ గోపాలపురం సెక్టార్‌లో మహిళ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ పిశారద మండలంలోని ఎం నాగుల పల్లి ద్వారకా నగర్ల లో 0.2 అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రీ స్కూల్ కార్యక్రమాలు, పోషణ వాటిక, వర్షపు నీరు మొదలగు వాటిని పరిశీలించారు. ప్రీ స్కూల్ నెలవారి సిలబస్ పరిశీలించి పిల్లలను అడిగి తెలుసుకుని పిల్లలను అభినందించారు. ఈ క్రమంలో సూపర్వైజర్ కె మణి పిల్లల హాజరు నమోదు 13/10 అటెండెన్స్ ప్రకారం పేరు పేరునా పిలిచి హాజరు వేశారు.రికార్డు వర్క్‌పిల్లల పట్ల జాగ్రత్తలు గురించి అంగన్వాడీ కార్యకర్తలకు ఆయాలకు సూచనలు ఇచ్చారు.

## స్వర్ణమయ పథకానికి రూ.1లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి తాడేపల్లిగూడెం వాస్తవ్యులు డి.కాళిదాసు దంపతులు శనివారం ఉదయం విచ్చేసి స్వామి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ఆఫీస్ వద్ద సిబ్బందికి విమానగోపుర స్వర్ణమయ పథకానికి ఒకలక్షవిరాళం అందజేశారు.దాతకి దేవాలయ సూపరింటెండెంట్ గోవాడ సుబ్రహ్మణ్యం బాండు పత్రాలను, స్వామివారి ప్రసాదాలను, అందించి అభినందనలు తెలిపారు.

# అంగన్‌వాడి కేంద్రాలు బలోపేతం చేసేందుకు చర్యలు



**భీమడోలు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడి కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించిందని ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్ట్ ఇన్చార్జి సిడిపిఓ షెహనాజ్ వేగం అన్నారు. అంగన్వాడి కేంద్రాల్లో చదివే పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కోసం ప్రభుత్వం యూనిట్ ఒక్కొక్కటి రూ.19,800 విలువ గల ఆట వస్తువులను,బొమ్మలను కేటాయించిందని,. వీటి పంపిణీ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ప్రాజెక్టు పరిధిలో 187 అంగన్వాడీ కేంద్రాలు, మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉండగా వీటిలో 117కేంద్రాలకు సొంత భవనాలు ఉన్నాయన్నారు. 43 భవనాలలో భూగర్భ జలాలు పెరిగేందుకు ఇంకుడు గుంటలను ఏర్పాటు చేశామన్నారు. 36 చోట్ల కేంద్రాలకు అనుబంధంగా మరుగుదొడ్లను నిర్మించామన్నారు. ఇక గర్భిణీలకు, పిల్లలకు తాజా పోషక విలువ గల కూరగాయలు,ఆకుకూరలు అందజేసినందుకు స్థలాలు అందుబాటులో ఉన్న అంగన్ వాడీకేంద్రాలలో పోషణ వాటికలను ఏర్పాటు చేశామన్నారు. ఒక్కొక్క దాని ఏర్పాటుకు ,నిర్వహణకు పదివేల రూపాయలు. వరకు ఐసిడిఎస్ నిధులను విడుదల చేసిందన్నారు. ఈ నిధులతో కూరగాయల విత్తనాల కొనుగోలు పోషణ ఇతర అంశాల కోసం ఖర్చు చేయవలసి ఉంటుంది అన్నారు. ఒకవేళ ఏదైనా అంగన్వాడీ కేంద్రానికి కూరగాయలు పెంచేందుకు స్థలం లేకపోతే రెండు మూడు కేంద్రాలు ఒక యూనిట్ గా ఏర్పడి ప్రభుత్వ భూముల్లో సాగు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తుందని తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో మూడు నుంచి ఆరు సంవత్సరాల మధ్య వయసుకులైన 2057 మంది ఉన్నారన్నారు. వీరిలో 85 శాతం వరకు ఆధార్ కార్డుల కార్యక్రమాన్ని పూర్తి చేసుకున్నట్టు ఇన్చార్జి సిడిపిఓ తెలిపారు.

# శ్రీరామచంద్ర గ్రూప్ సంస్థల ఆత్మీయ సమావేశం



**కుక్కునూర్,మేజర్‌న్యూస్ :** జంగారెడ్డిగూడెంలో గత 32 సంవత్సరాలుగా శ్రీరామచంద్ర చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ రాజ్యలక్ష్మి రామచంద్ర చిట్ఫండ్ శ్రీరామచంద్ర విద్యాసంస్థలు నర్సరీ నుండి డిగ్రీ వరకు శ్రీరామచంద్ర నిధి లిమిటెడ్ ద్వారా విశేష సేవలను అందిస్తూ తమ సంస్థల ద్వారా ఎంతో మంది కష్టమర్లను వ్యాపారులను తీర్చి దిద్దుతూ నిర్వహిస్తున్న శ్రీరామచంద్ర గ్రూప్ సంస్థలు శనివారం కుక్కునూరు మండల కేంద్రంలో ఆత్మీయ కలయిక సమావేశం జరిగింది. ఈ సమావేశంనకు ముఖ్య అతిథులుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి జలగం ప్రసాదరావు నూజివీడు మాజీ ఎమ్మెల్యే మేక ప్రతాప్ అప్పారావు,శ్రీరామ్ మూర్తి గ్రూపు సంస్థల చైర్మన్ బీవీ కృష్ణారావు మాట్లాడుతూ సంస్థలు త్వరితగతి సేవలు అందించడం ద్వారా ప్రజల మన్ననలను పొందాయని తమ విద్యాసంస్థల ద్వారా వేలాది మంది విద్యార్థులు అతి తక్కువ ఫీజులతో విద్యను అభ్యసిస్తున్నారని తమ డైరీ ఫార్మ్ ద్వారా స్వచ్ఛమైన కల్తీ లేని పాలు ప్రజలకు అందిస్తున్నామని భవిష్యత్తులో తమ సంస్థల సేవలు అన్ని ప్రాంతాలకు విస్తరించటం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి అంబేద్కర్ కోటగిరి సత్యనారాయణ రావు,వినోద్ ,కోటగిరి అప్పారావు ,కామినేని వెంకటేశ్వరరావు ,శ్రీరామ గ్రూప్ సంస్థ డైరెక్టర్ పవన్ కరెస్పాండెంట్ వీవీఎస్ జగదీష్ ,ఏవో రమేష్ , కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.



# కన్నాయగూడెంలో వైభవంగా హనుమత్ సువర్చలాదేవి కల్యాణం

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** కొయ్యలగూడెం మండలం కన్నాయగూడెం గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆలయ 6వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం అంజనేయ స్వామి సువర్చలాదేవిల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ కల్యాణ వేడుకలో నిమ్మగడ్డ భవానీ కిషోర్,నాగవెంకట పావని దంపతలు, కొండేపాటి ప్రసాద్, లక్ష్మీదేవి దంపతులు స్వామివారి కల్యాణ తంతును వేదమంత్రోచ్చారణల మధ్య నిర్వహించారు. కన్నాయ గూడెం పరిసర గ్రామాల ప్రజలు భారీగా తరలివచ్చి స్వామివార్ల కల్యాణం తిలకించారు. శనివారం రాత్రి ఆలయం వద్ద అన్న ప్రసాద వితరణ జరిగింది.

# ప్లాస్టిక్ నిషేధంపై పలు వైన్ షాపులను ఆకస్మిక తనిఖీ చేసిన జేసి





**భీమవరం,మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 1 నుండి ప్లాస్టిక్ నిషేధం అమల్లో భాగంగా శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ భీమవరం పట్టణంలోని పలు వైన్ షాపులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.బాంబే స్వీట్స్ సెంటర్, అంబేద్కర్ సర్కిల్, కొత్త బస్టాండు,చిన్న రంగనిపాలెం,విస్సా కోడేరు వంతెన ప్రాంతాల్లోని విజయసాయి వైన్స్, వెంకటేశ్వర వైన్స్, శివ వైన్స్, స్వప్న వైన్స్, సత్య కృష్ణ వైన్స్, అజయ్ వైన్స్ షాపులను ఆకస్మికంగా తనిఖీ చేసీ ప్లాస్టిక్ గ్లాసులను, ప్లాస్టిక్ బాటిల్స్ కలిగి ఉండడం గుర్తించి ఆగ్రహం వ్యక్తం చేశారు. నేటి నుండి ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నదన్న విషయం మీకు తెలుసా లేదా అని గట్టిగా ప్రశ్నించారు. ప్లాస్టిక్ గ్లాసులు, ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ కలిగి ఉన్న ఈ ఆరు షాపులపై జరిమానాకు సిఫార్సు చేస్తూ మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు ఇచ్చారు. అలాగే ఎక్సైజ్ పాలసీకి విరుద్ధంగా షాపుల వద్ద తాగడానికి (లూజ్ సేల్స్) ఎందుకు మందు ఇస్తున్నారని ప్రశ్నిస్తూ, ఇటువంటి వైన్ షాపులపై కేసులు బుక్ చేయాలని ఎక్సైజ్ స్క్వాడ్ ఇన్స్పెక్టర్ ను ఆదేశించారు. నెల రోజులుగా ప్లాస్టిక్ పై పెద్ద ఎత్తున అవగాహన కలిగిస్తున్న ఇంకా అదే దారిలో నడవడంపై తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు.

ఇక తరచూ తనిఖీలు ఉంటాయని ఎక్కడ ప్లాస్టిక్ నిషేధం అమలు చేయకపోయినా, ఎక్సైజ్ పాలసీకి విరుద్ధంగా అమ్మకాలు జరిపిన చర్యలు తప్పవని గట్టిగా హెచ్చరించారు. తనిఖీల సందర్భంలో ఎక్సైజ్ శాఖ స్క్వాడ్ ఇన్స్పెక్టర్ కే.ఎస్.వి కళ్యాణ్ చక్రవర్తి, ఎస్సై రమాదేవి, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

# ఆర్డీవో రాజుకు బిఎస్ఐ క్యాలెండర్ అందజేత



**నరసాపురం,మేజర్‌న్యూస్:** దిబుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్డీవో దాసిరాజు, టౌన్ సిఐబి యాదగిరికి 2025వ బి ఎస్ఐ నూతన క్యాలెండర్ ని అందజేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో బి ఎస్ ఐ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కోనా జోషప్, జిల్లా ప్రెసిడెంట్ ఈది రవికుమార్,జిల్లా జనరల్ సెక్రటరీ గాతల సందీప్,ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆధార్ రాజు, జె.రవి తేజ, మాల మహానాడు నరసాపురం డివిజనల్ అధ్యక్షులు కాకిలేటి ఆనంద్ కుమార్,న్యాయవాది గోడి సత్యనారాయణ, దీపాటి జానకిరాజు, నేతల రాజు,మాజీ ప్రెసిడెంట్ దుండి శ్రీనివాస్,కౌనాల శ్యామ్ కుమార్,చాట్ల జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల పైలెట్ ప్రాజెక్టుగా కైకలూరు

**– టౌన్ అంతా కెమెరాలు పెట్టడానికి రూ.1లక్ష 60 వేలు సహాయం**




**కైకలూరు,మేజర్‌న్యూస్:** కైకలూరు టౌన్ పోలీస్ వారు ఒక పైలట్ ప్రాజెక్ట్‌గా సీసీ కెమెరాలు టౌన్ అంతా పెట్టే విధంగా కృషి చేస్తున్నారు. దీనిలో భాగంగా ఇటీవల టౌన్‌లో ఉన్న బైక్ మరియు ఆటో ఫైనాన్స్ యజమానులతో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో సీసీ కెమెరాలు కోసం ఆ యజమాని సహాయ సహకారాలు అందించాలని తెలిపిన టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.కృష్ణ అదే విధంగా ఎస్సైలు డి.వెంకట్ కుమార్,ఆర్ శ్రీను కోరడం జరిగింది. దీనిలో భాగంగా శుక్రవారం 8 ఆటోమొబైల్ ఫైనాన్స్ షాప్ యజమానులు 1,60వేలు రూపాయలను సీసీ కెమెరా టెక్నీషియన్ అయిన హరికి ఎస్సైలు వెంకట్ కుమార్,ఆర్ శ్రీను సమక్షంలో అందజేసినారు. ఈ సందర్భంగా టౌన్ పరిధిలో సీసీ కెమెరాలు పర్యవేక్షణకు తన వంతు సహాయంగా ఆటోమొబైల్స్ షాపు యజమానులు అందించిన సహాయ సహకారాలను పోలీస్ వారు ధన్యవాదాలు తెలియచేయడం జరిగింది. అదేవిధంగా సీసీ కెమెరాలు కోసం ఎవరైనాసహాయసహకారాలు అందించాలను కుంటే సి.ఐపి.కృష్ణ, ఎస్.ఐడివెంకట్ కుమార్‌ని సంప్రదించాలని కోరినారు.

# నిరుద్యోగ పట్టభద్రులు,యువత ఉపాధి కోసమే నా పోరాటం

**– ఎంఎల్‌సి స్వతంత్ర్య అభ్యర్థి చిక్కాల దుర్గాప్రసాద్**



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్ :** నిరుద్యోగ పట్టభద్రులు, యువత ప్రయోజనాలు భవిష్యత్తు కోసమే తాను ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎంఎల్‌సి ఎన్నికల్లా తాను స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని చిక్కాల దుర్గాప్రసాద్ చెప్పారు. శనివారం ఆయన కొయ్యలగూడెం మండలం నరసన్నపాలెం నుంచి కొయ్యలగూడెం వరకూ పాదయాత్రగా ఎన్నికల ప్రచార పర్యటన నిర్వహించారు. స్థానిక ఓ ఆశ్రమంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. ఏలూరు నుంచి కాకినాడ వరకూ 118 కిలో మీటర్లు తాను ఈ ఎన్నికల సందర్భంగా పాదయాత్ర చేస్తూ, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నానని, పట్టభద్రులను, ఉపాధ్యాయులను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్నానని అన్నారు.

తాను వ్యక్తిగతంగా వై.సీ.పీ అభిమాని అయినప్పట్టికీ తాను ఎన్నికల్లో గెలిచినట్లయితే ఏ పార్టీలోనూ చేరనని, స్వతంత్ర్య అభ్యర్థిగానే పట్టభద్రులు, యువత ప్రయోజనాల కోసం పోరాటం సాగిస్తానని ఆయన చెప్పుకొచ్చారు. ఆదివారం ఉదయానికి తన పాదయాత్ర గోపాలపురం చేరుకుంటుందని, తన పర్యటనలో పట్టభద్రులు, యువత మంచి ఆదరణ చూపిస్తున్నారని, అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

# భీమవరం హాస్పిటల్స్‌కు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్ గుర్తింపు



**భీమవరం,మేజర్‌న్యూస్:** పశ్చిమ గోదావరి జిల్లా, ముఖ్య కేంద్రమైన భీమవరం పట్టణంలో గత 20 సంవత్సరములుగా నాణ్యమైన వైద్య సేవలందిస్తున్న భీమవరం హాస్పిటల్స్ వైద్య సేవల రంగంతో పాటు వైద్య విద్యా రంగంలోనికి ప్రవేశించింది. భారత ప్రభుత్వ అధీకృత అత్యున్నత వైద్య విద్యా నిర్వహణ సంస్థ అయిన నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్, డిప్లొమేట్ ఆఫ్ నేషనల్ బోర్డు (డి.ఎన్.బి) పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సుల నిర్వహణకు భీమవరం హాస్పిటల్స్ కు ప్రత్యేక గుర్తింపు నిచ్చింది. ఈ సందర్భంగా శనివారం నిర్వ హించిన పత్రికా సమావేశంలో హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్‌డాక్టర్.కే.వీ.కృష్ణంరాజుమాట్లాడుతూ20 సంవత్సరముల క్రితం భీమవరం,పరిసర ప్రాంత ప్రజల కోసం 24 గంటలూ అందుబాటులో వైద్య సర్వీసులు అందించే ఉద్దేశ్యంతో సువిశాల ప్రాంగణంలో 200 పడకలతో వైద్యశాలను ప్రారంభించామని అన్ని రకముల స్పెషాలిట,సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందిస్తున్నామని ఇప్పుడు నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్ గుర్తింపుతో ఎం.బి.బి.ఎస్ తరువాత పోస్ట్ గ్రాడ్యుయేషన్ వైద్య విద్యా కార్యక్రమాలను పశ్చిమ గోదావరి జిల్లాలో మొట్ట మొదటి సారిగా ప్రారంభిస్తున్నామని,అనస్థీషియా విభాగంలో కేరళ రాష్ట్రంకు చెందిన ఇద్దరు వైద్య విద్యార్థులు దేశ వ్యాప్తంగా బోర్డు నిర్వహించిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ నీట్ కౌన్సిలింగ్‌లో భీమవరం హాస్పిటల్స్‌ను ఎంచుకున్నారని అన్నారు.త్వరలో రేడియాలజీ, ఇతర స్పెషాలిటీ వైద్య విభాగాలలో సీట్లు అందుబాటులోనికి రానున్నాయని డాక్టర్.కృష్ణంరాజు తెలియచేస్తూ ఈప్రాంతంలో తమ వైద్యశాలలో వైద్య విద్యా కార్యక్రమాలను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని తెలియచేసారు.ఈ పత్రికా సమావేశంలో చైర్మన్ డాక్టర్. గోపాలరాజు,డాక్టర్. ఆర్.శ్రీనివాసరావు పాల్గొన్నారు

# అయ్యప్ప తాపీ మేస్త్రి సంక్షేమ సంఘం వితరణ



**భీమడోలు,మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి భీమడోలుకు చెందిన అయ్యప్ప తాపీ మేస్త్రి సంక్షేమ సంఘం చేస్తున్న కృషి అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండల పరిధిలో ఇటీవల కాలంలో భవన నిర్మాణం పనుల్లో పాల్గొంటూ ప్రమాదవశాత్తు జరిగిన సంఘటనలలో ముగ్గురు భవన నిర్మాణ కార్మికులు చనిపోయారు. తాపీ మేస్త్రి లు సభ్యులుగా గల అయ్యప్ప తాపీ మేస్త్రిలు సంక్షేమ సంఘం తమతో పాటు పనిచేస్తూ చనిపోయిన భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు. దీనిలో భాగంగా శనివారం బాధితులైన పొగురి మారుతి కుమార్,గంటా గంగరాజు,గుర్రాల సురేష్ కుటుంబీకులను పరామర్శించిన సంఘ కార్యవర్గ సభ్యులు వారిని ఆదుకునే క్రమంలో ఒక్కొక కుటుంబానికి రూ.5వేల రూపాయల నగదుతో పాటు,50 కేజీలబియ్యం,నిత్యావసర వస్తువులు,ఇతరాలను అందజేశారు.కార్యక్రమంలో సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యులు కోటిపల్లి సీతారామయ్య, ఈత కోట తాతాజీ, కె.సోమరాజు ,గాదం రాము పాల్గొన్నారు.

# నవుడూరులో శ్రీవద్దల వెంకమ్మ ఆలయ శంకుస్థాపన



**- అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం,మేజర్‌న్యూస్:** వీరవాసరం మండలం నవుడూరు గ్రామం మృత్యుంజయనగర్ లో రజకుల చెరువు వద్ద శ్రీవద్దల వెంకమ్మ ఆలయ శంకుస్థాపన ఉదయం 4.59 నిమిషాలకు కడలి రంగ రాధాబాయి, మృత్యుంజయుడు దంపతులచే శంకుస్థాపన పూజ కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, అమ్మవారు కరుణ కటాక్షం కలిగి ఆనందంగా జీవించాలని, అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ళ నాగేశ్వరావు, ఎంపిపి వీరవల్లి దుర్గాభవాని, వీరవల్లి చంద్రశేఖర్,రంగ రాధాబాయి మృత్యుంజయుడు, యాళ్లబండి ఇందిరా,యాళ్లబండి బ్రహ్మాజీ, యాళ్లబండి బాబీ, పుప్పాల సురేష్,యాళ్లబండి కాశీ, పంజా త్రిమూర్తులు, నెక్కంటి సురేష్, సంబలదీవి కనకం, చెల్లబోయిన నాగరాజు, నవుడూరు సుబ్బయ్య, కాలనీ వాసులు కడలి రామకృష్ణ, ముదునూరి రామబద్రరాజు, మండ్లి వెంకటేశ్వరరావు విఘ్నేశ్వరుడు, కోడి రాజేంద్ర, జుత్తుగ శ్రీను, రాయి తేజ, పత్తుల వీరస్వామి, కడలి వాసు,తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు బైట్ కళాశాల విద్యార్థులకు అభినందన సత్కారం



**పాలకోడెరు,మేజర్‌న్యూస్:** భీమవరం ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, పెన్నాడకు చెందిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కే మనోహర్, పి.పావని, ఎంచరిత్‌ల అభినందన సభశనివారం నిర్వహించారు. ఈసందర్భంగా వైస్‌చైర్మన్ టీవీ వి.ప్రసాద్ మాట్లాడుతూ అస్సాం అగ్రికల్చర్ యూనివర్సిటీలో జరిగిన జాతీయ సమైక్యత శిబిరంలో 16 రాష్ట్రాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు అని మన రాష్ట్రం నుంచి పదిమంది విద్యార్థులు పాల్గొనగా అందులో ముగ్గురు బైట్ కళాశాలకు చెందిన విద్యార్థులు కావటం ఆనందదాయకమని అన్నారు.ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా భీమవరం సిడిపిఓ ప్రాజెక్ట్ హెడ్‌టికెవి లక్ష్మీకాంతం పాల్గొని విద్యార్థులను సత్కరించారు. విద్యార్థులు ఇలాంటి శిబిరాల్లో పాల్గొని సేవాభావాన్ని పెంచుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో కేజీఆర్ఎల్ కాలేజీ జాయింట్ సెక్రెటరీ ఆరేటి ప్రకాష్,విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, మెంబర్ ఆఫ్ బిల్డర్స్ అసోసియేషన్ పుప్పాల శేషుపాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ కురెళ్ళ భాస్కరరావు,ఏ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఏబి ఎస్ఆర్ మనోహర్, ఉమెన్స్ ఎంపవర్మెంట్ సెల్ హెడ్ శ్రీమతి కేరాగిణి హెచ్వోడీలు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# జిల్లాలో తొలిరోజే 94.44 శాతం పింఛన్లు పంపిణీ

**మిగిలిన వారికి ఫిబ్రవరి 3న అందజేత**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జిల్లాలో తొలిరోజైన శనివారం రాత్రి 7 గంటల సమయానికి 94.44 శాతం పూర్తి చేశారు. జిల్లా కలెక్టర్,డిఆర్‌డిఎ అధికారుల పర్యవేక్షణలో సచివాలయాల సిబ్బంది పింఛన్ల పంపిణీని ఉదయం 6 గంటల నుంచే ప్రారంభించారు. ఏలూరు జిల్లాలో 2,61,454 మంది లబ్ధిదారులు ఉండగా, రూ.113 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. శనివారం రాత్రి 7 గంటల సమయానికి డీఆర్‌డీఏ అధికారుల నివేదికల ప్రకారం జిల్లాలో 2,46,924 మందికి (94.44 శాతం) రూ.106.55 కోట్లు అందజేశారు. ఇంకా కేవలం 14,530 మందికి మాత్రమే పింఛన్ల పంపిణీ జరగాల్సి ఉంది. ఉదయం 6 గంటల నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించిన గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది రాత్రి 7 గంటల సమయానికి 94.44 శాతం పంపిణీ పూర్తి చేశారు. కొందరు లబ్ధిదారులు ఇళ్లల్లో లేకపోవడం,ఇతరత్రా కారణాలతో అందుబాటులో లేకపోవడం వల్ల 14,530 మందికి పింఛన్లు ఇవ్వలేకపోయారు. ఫిబ్రవరి 2వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 3వ తేదీ సాయంత్రంలోగా మిగిలిన వారందరికీ పింఛన్లు అందజేసి నూరు శాతం లక్ష్యాన్ని సాధిస్తామని అధికారులు తెలిపారు.

# దేశ ఆర్థిక, సామాజిక ప్రగతికి, అభివృద్ధికి బడ్జెట్ దోహదం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అంకెల పరంగా విశ్లేషాత్మకం గా లేకపోయినా అందులో ఉన్న ముఖ్యమైనఅంశాలు పూర్తిగా దేశఆర్థిక, సామాజిక ప్రగతి కి, అభివృద్ధికి దోహదం చేస్తాయని భావించవచ్చు అని సర్ సి.ఆర్.రెడ్డి పి.జి. కళాశాల యం.బి.ఏ. ఆచార్యులు డాక్టర్ తేర రాజేష్ అన్నారు. ఈ బడ్జెట్ వల్ల ముఖ్యంగా వివిధ ఐ.ఐ.టి., ఐ.ఐ.యస్.సి.ల్లో పరిశోధనలు చేసే 10వేల పరిశోధన విద్యార్థులకు ఫెలోషిప్ ప్రకటించండంవల్ల మన విద్యార్థుల్లో పరిశోధనలో పట్ల ఆసక్తి పెరుగుతుందని భావించవచ్చు అని తెలిపారు. అలాగే దేశంలో వైద్య విద్య అభివృద్ధికి సుమారు10 వేల మెడికల్ సీట్లు పెంచటంచాలాసంతోషదాయకం, యం.యస్.యం.ఈ., స్టాటప్స్ అభివృద్ధికి రుణాల మంజూరు చేయటంవల్ల కొత్త ఆలోచనలతో నూతన పారిశ్రామికవేత్తలుగా ఎగటానికి అవకాశాలు మెరుగుపడతాయి. నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు, ఉపాధి కల్పనరంగాల దిశగా పర్యటక రంగం ఏర్పాటుచేయటం వలన అలాగే ఈ.వి. బ్యాటరీ పరిశ్రమలకు ప్రోత్సాహకాలకు క్లీన్ టెక్ మిషన్ ఏర్పాటు వలన ఉద్యోగాలు పొందటాని అవకాశాలు వస్తాయని ఆశించవచ్చు అలాగే ఆదాయ పన్నుల స్లాబ్ కూడా సంతృప్తికరం అని చెప్పవచ్చని డాక్టర్ తేర రాజేష్ పేర్కొన్నారు.

# పదవ తరగతి పరీక్షల సన్నాహక చర్యలు పూర్తి



**భీమడోలు,మేజర్‌న్యూస్:** పదవ తరగతి పరీక్షల నిర్వహణకు సన్నాహక చర్యలు పూర్తయ్యాయని, భీమడోలు విద్యాధికారి 1- శ్రీనివాసరావు తెలిపారు. పదవ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు రోజుకు రెండు విడతలుగా నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ఆయన శనివారం పరిశీలించారు. గత సంవత్సరం మండలంలో 85శాతం గా ఉన్న ఉత్తీర్ణతా శాతాన్ని నూరు శాతం కు పెంచేలా కృషి చేయాలని ఉపాధ్యాయులను కోరారు. తనిఖీల్లో భాగంగా భీమడోలు హైస్కూలును సందర్శించిన విద్యార్థికారికి పాఠశాల ప్రగతి గురించి ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు అహమ్మద్ వివరించారు. అనంతరం విద్యాధికారి మాట్లాడుతూ, మండలంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలల నుంచి 511 మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. దీనిలో భాగంగా భీమడోలు నుంచి 172 మంది హాజరవుతుండగా వీరిలో 50 మంది తెలుగు మాధ్యమంతో,మిగిలిన వారు ఆంగ్ల మాధ్యమంతో చదువుతున్నారన్నారు. మండలం నుంచి అత్యల్పంగా కురెళ్ళగూడెం హై స్కూల్ నుంచి 16 మంది మాత్రమే పరీక్షలకు హాజరవుతున్నారని తెలిపారు. ఇక పొలసానిపల్లిలోని అంబేద్కర్ గురుకులం నుంచి 80 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్టు తెలిపారు. భీమడోలులోని శ్రీ చైతన్య పాఠశాలలో ఏర్పాటు చేశామన్నారు. ఇక భీమడోలు, గుండుగొలను,పూళ్ళ,ఆగడాల లంక, పొలసానిపల్లి అంబేద్కర్ గురుకులం పరీక్షా కేంద్రాలు గత సంవత్సరం మాదిరిగానే కొనసాగుతాయన్నారు. పరీక్షల సమయంలో రవాణా,పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఇతర అంశాల గురించి ఉన్నతాధికారులతో మాట్లాడతామని తెలిపారు.

# డీఎస్సీ శిక్షణతో ఉత్తమ ఫలితాలు

**- ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో**

**ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం : మంత్రి రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** నిరుద్యోగ యువతీ యువకులు డీఎస్సీ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించడం ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందవచ్చునని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, ఉపాధ్యాయులు సబ్జెక్టుల వారీగా చెప్పే బోధనను ఇష్టపడి ఏకాగ్రతతో విని చదివితే విజయం మీదేనన్నారు. పాలకొల్లులోని బి ఆర్ ఎం వి మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో శనివారం సాయంత్రం మంత్రి రామానాయుడు ఆధ్వర్యంలో తలపెట్టిన డీఎస్సీ ఉచిత శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. పాలకొల్లు నియోజకవర్గంకు చెందిన శిక్షణ పొందే ఏడు వందల మంది వరకు నిరుద్యోగ యువతి యువకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా యువతకు ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా కూటమీ ప్రభుత్వ అధికారంలోకి రాగానే డీఎస్సీ పై మొదటి సంతకం చేశారన్నారు. ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో ఉన్న ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడు తుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని కొందరు యువతీ యువకులు తన వద్దకు వచ్చి డీఎస్సీ ఉచిత శిక్షణ ఇప్పించాలని కోరినట్లు తెలిపారు. తాను మొదట వంద నుంచి 150 మంది వరకు ఉంటారని భావించి దరఖాస్తులను ఇమ్మని ప్రచారం చేయడంతో 700 వరకు దరఖాస్తులు రావడంతో మీ అందరి భవిష్యత్తు కోసం ఇబ్బందులు, వ్యయ ప్రయాసలు ఉన్నప్పటికీ వెనకడుగు వేయకుండా ఉచిత శిక్షణా తరగతులు ఇప్పించేలా ముందడుగు వేసాను అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల ప్రిన్సిపల్ డి రామలింగేశ్వరరావు, కోఆర్డినేటర్ రావూరి వెంకట అప్పారావు, ట్రస్టు సభ్యులు పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బొక్క రమాకాంత్, పీతల శ్రీనివాస్, గుమళ్ళ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆశలను అడియాసలు చేసిన కేంద్ర బడ్జెట్



**ఏలూరు,మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలను అడియాసలు చేసిందని, ఏపీకి మళ్లీ మొండి చెయ్యే చూపించిందని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ రవి కేంద్ర బడ్జెట్ ను విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన నేడు ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ఏపీకి ప్రత్యేకహొదా ఇవ్వలేదని, విభజన చట్టం ప్రకారం ఏజాతీయ విద్యా సంస్థకు కేటాయింపులు చేయలేదని,విశాఖ రైల్వే జోన్,ఎన్ ఐ టి,ఐఐటి, ఐఐఎం, ట్రిబుల్ ఐటీ, ఐఐఎస్ఇఆర్, గిరిజనయూనివర్సిటీ,సెంట్రల్ యూనివర్సిటీ, దుగరాజుపట్నం పోర్టు,కడపస్టీల్ ప్లాంటు, వైజాగ్ మెట్రో, ఎయిమ్స్, వెనుకబడిన జిల్లాల నిధులు,రాజధాని నిర్మాణానికి నిధులు విషయమై నేడు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఊసే లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. రాజధాని నిర్మాణానికి గతంలో ప్రకటించిన ప్రపంచ బ్యాంకు రుణాన్ని పదేపదే ప్రస్తావించారు తప్ప కొత్తగా కేటాయింపులు ఏమీ చేయలేదని తెలిపారు. కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై ఆపార్టీతో కూటమిలో అంటకాగుతున్న తెలుగు దేశం, జనసేన పార్టీలు కేంద్రాన్ని నిలదీయాలని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పునరావసం, పరిహారం ప్యాకేజ్ గురించి ఈ బడ్జెట్లో ప్రస్తావించకపోవడం తనని ఆవేదనకు గురి చేసిందని తెలిపారు. కేంద్రం చేస్తున్న ద్రోహానికి, ఆ ద్రోహాన్ని నిలదీయలేని రాష్ట్ర పార్టీలనిరాష్ట్రప్రజలు నిలదీయాలని ఎ.రవి పిలుపునిచ్చారు.

# కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి మొండి చేయి

**- పట్టణ నివాస ప్రాంతాల సంఘం**

**జిల్లా కన్వీనర్ పి.కిషోర్**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయంజరిగిందని పట్టణ నివాస ప్రాంతాల సంఘం జిల్లా కన్వీనర్ పి.కిషోర్ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం 50 లక్షల 65 వేల కోట్ల పైబడి ఉన్నదని, దానిలో 10 లక్షల కోట్లు ప్రభుత్వం మూలధనంగా ప్రభుత్వంఅట్టే పెట్టుకుంటున్నట్లు ప్రకటించింది అన్నారు. ఈ రంగాలకు బడ్జెట్లో కేటాయింపుల్ని తగ్గించడం అంటే ఆయా రంగాల్లో ప్రజలకు అందుతున్న సేవలపై రాబోయే కాలంలో ఫీజులు, ధరలు పెంచడమే అవుతుందని అన్నారు. బిజెపి ప్రభుత్వం బడ్జెట్లో భీమా రంగంలో 100శాతం ఎఫ్‌డిఐ ప్రైవేటీకరణ చేస్తామని ప్రకటించడం అన్యాయమని అన్నారు. ఇప్పటికే దేశంలో టెలికం, రైల్వే,విద్యుత్తు, పోర్టు, బ్యాంకింగ్ తదితర సెక్టార్లన్నీ ప్రైవేటైజేషన్ చేసింది అన్నారు. ఇప్పుడు వందకు వందశాతం ప్రైవేట్ కరణ చేయడం అంటే ప్రజల డబ్బులకు భద్రత ఉండదని గుర్తించాలని తెలిపారు. దీన్ని ప్రజలంతా వ్యతిరేకించాలని అన్నారు. కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం కేంద్ర బడ్జెట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. 10 సంవత్సరాల క్రితం రాష్ట్రానికి విడగొట్టినప్పుడు ప్రత్యేక హోదా ఇస్తామని చట్టం చేసి,అది అమలు చేయకుండా మోసం చేసింది కేంద్రం. తర్వాత ప్రత్యేక ప్యాకేజీ అని చెప్పారు. మొత్తంగా ఈ బడ్జెట్ ని పరిశీలిస్తే నేతి బీరకాయలో నేతి ఉన్న మాట ఎంత నిజమో, కేంద్ర బడ్జెట్ ప్రజలకు ఉపయోగ పడుతుందనేది కూడా అంతే నిజం అవుతుందని ఎద్దేవా చేశారు.

# కేంద్ర బడ్జెట్ పూర్తిగా పేదలకు వ్యతిరేకం

**- దళితులకు బడుగు,**

**బలహీన వర్గాలకు మొండి చేయి**



**కైకలూరు,మేజర్‌న్యూస్:** వైసీపీ నాయకులు సిఏ బీవీ రావు ఆయన కార్యాలయంలో కేంద్ర బడ్జెట్ పై విమర్శలు చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా పేదల వ్యతిరేక బడ్జెట్ పూర్తిగా ధనవంతులకు కార్పోరేట్ వర్గాలకు అనుకూలంగా బడ్జెట్‌లో నిధులు కేటాయింపు జరిగిందన్నారు. రైతులు,దళితులు,బడుగు బలహీన వర్గాలకు మొండి చేయి చూపిందన్నారు. నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ ఊసే లేదని,ధరలస్థిరీకరణకు నిధులు కేటాయింపులు లేవన్నారు.గ్రామీణ ఉపాధి హామీ పథకానికి నిధులు పెంపు లేదని,ఉపాధి కూలీలకు పని దినాలు వంద నుంచి రెండు వందలకు పెంచాలనే సూచనలు పరిగణలోకి తీసుకోలేదని, కార్మిక సంక్షేమం ఊసే లేదన్నారు. స్వయం ఉపాధికి బ్యాంకు రుణాలు అనేది ఒట్టి మాటేనని నిరుద్యోగ యువతకు బ్యాంకులు రుణాలు ఇచ్చే పరిస్థితి లేదు.విద్య, వైద్య, వ్యవసాయ రంగాల ప్రాధాన్యతల కనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేవని బీ వీ రావు పేర్కొన్నారు. బీసీ లకు , ఎస్సీ లకు క్రీమీ లేయర్ ఆదాయ పరిమితి పెంచాలి అని అదాయపన్ను మినహాయింపు 12 లక్షలు అని చెబుతున్న ప్రభుత్వం క్రీమీ లేయర్ పరిమితి 8 లక్షలు ఉంచడం దారుణం అని పరిమితి 25 లక్షల వరకు పెంచి రిజర్వేషన్ వర్తించేలా న్యాయం చేయాలి అని డిమాండ్ చేశారు.

# పన్ను మినహాయింపు మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు



**భీమడోలు,మేజర్‌న్యూస్:** ప్రతిపాదిత పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడంలో దోహదపడుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు అన్నారు. బడ్జెట్లు సాధారణంగా ఖజానాను నింపడంపై దృష్టి సారిస్తాయని, కానీ. ఈ బడ్జెట్ మాత్రం ప్రజల జేబులు నింపేందుకు, సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని పేర్కొన్న ప్రధాని మోదీ. ఈ బడ్జెట్ 140 కోట్ల మంది దేశవాసుల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందని, ప్రతి భారతీయుడి కలలను ఇది నెరవేరుస్తుందని వెల్లడి. ప్రధాని మోదీ వికసిత్ భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోంది సీఎం చంద్రబాబు - కేంద్ర బడ్జెట్ 2025ను ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అయిన మధ్యతరగతి ప్రజలకు పన్ను మినహాయింపు గొప్ప పరిణామమని తెలిపారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ దార్శనికతను బడ్జెట్ ప్రతిబింబిస్తోందన్నారు. ప్రజా అనుకూల ప్రగతిశీల బడ్జెట్‌ను ఇవాళ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారన్నారు. మహిళలు,పేదలు,యువత, రైతుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చారన్న సీఎం.రాబోయే ఐదేళ్లలో వృద్ధికి ఆరు కీలక రంగాలను బడ్జెట్ గుర్తించిందన్నారు. జాతీయ శ్రేయస్సు దిశగా ఈ బడ్జెట్ కీలక అడుగులు సూచిస్తోందని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబుకు అభినందనలు తెలిపారు. కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా, రూ.12 లక్షల ఆదాయం వరకు ఎటువంటి పన్నులు చెల్లించాల్సిన అవసరం లేకుండా కేంద్ర బడ్జెట్లో రిబేట్ ప్రకటించిన ఆర్థిక మంత్రి. ప్రతిపాదిత పన్ను మినహాయింపు ప్రకటన మధ్యతరగతి ప్రజల ఆర్థిక శ్రేయస్సును పెంపొందించడంలో దోహదపడుతుంది. పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు,ప్రాజెక్టు నిర్మాణానికి బ్యాలెన్స్ గ్రాంటుగా మరో రూ.12,157 కోట్లు,విశాఖ స్టీల్ ప్లాంట్కు రూ.3,295 కోట్లు,విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటయించడం పట్ల హర్షం వ్యక్తం చేసున్నామన్నారు.